# ఉపాధ్యాయుల పట్ల కక్ష పూరిత వైఖరి వీడాలి

**- సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్..**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.** తెలంగాణ ప్రభుత్వానికి విద్యా కమిషన్ సమర్పించిన నివేదికలు ఉపాధ్యాయుల పట్ల కక్షపూరిత వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని దానిని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విద్యా కమిషన్ సిఫార్సులు ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేసేలా ఉన్నాయని విమర్శించారు. అధిక జీతాల పేరుతో విమర్శలు చేయడం,అడ్వాన్స్మెంట్ స్కీం లను రద్దు చేయాలని సూచించడం, పనితీరు ఆధారంగా ప్రమోషన్లు లేకుంటే ఉద్యోగం నుంచి తొలగింపు వంటి సిఫార్సులు చేయడం అన్యాయమన్నారు.ఇతర శాఖల ఉద్యోగులకు లేని కఠిన నిబంధనలు కేవలం ఉపాధ్యాయులకే విధించడం సరికాదని స్పష్టం చేశారు. విద్యార్థుల వ్యక్తిగత బేధాలను దృష్టిలో ఉంచుకొని బోధన సాగుతుందని కానీ ఫలితాల పేరుతో ఉపాధ్యాయులపై అధిక ఒత్తిడి తీసుకు వస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.అకాడమిక్ క్యాలెండర్ కు విరుద్ధంగా పలు కార్యక్రమాలు అమలు చేయమని ఒత్తిడి పెంచుతున్నారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న పిఆర్సి,డిఏలు,బిల్లులు విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా ఉపాధ్యాయుల జీతాలపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు.విద్యా కమిషన్ చేసిన సిఫార్సులను వెంటనే వెనక్కి తీసుకోవాలని మహేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నాగారం సర్వే నెం.147 స్థల వివాదం ముదురింది

**- ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నా రౌడీ మూకలతో దౌర్జన్యం చేస్తున్నారని బాధితుడి ఆరోపణ**








**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం:** మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా, ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ సర్వే నంబర్ 147లో గల 650 గజాల స్థలం వివాదం తీవ్రరూపం దాల్చింది. తన వద్ద అన్ని చట్టబద్ధమైన పత్రాలు, కోర్టు నుంచి అనుకూలంగా వచ్చిన ఇంజక్షన్ ఆర్డర్ ఉన్నప్పటికీ ప్రత్యర్థులు రౌడీ మూకలతో వచ్చి వేధింపులకు పాల్పడుతున్నారని బాధితుడు నాగారం వెంకట్ రామ్ రెడ్డి మీడియా ముందు వాపోయారు.పత్రాలు పక్కాగా ఉన్నా.. పాత వివాదాలే కారణమా?వెంకట్ రామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, 2002లో కొండ వారి నుంచి ఈ స్థలాన్ని కొనుగోలు చేసిన ఆయన ప్రస్తుతం నాల్గవ డాక్యుమెంట్ హోల్డర్గా ఉన్నారు. లింకు డాక్యుమెంట్లు సహా అన్ని ఒరిజినల్ పత్రాలు తన వద్దే ఉన్నాయని, కొనుగోలు చేసినప్పటి నుంచి తానే భూమి పజెషన్లో ఉన్నట్లు స్పష్టం చేశారు.గతంలో ఈ స్థలాన్ని విక్రయించిన మనోహర్ రెడ్డి, భారతి రెడ్డిల మధ్య కోర్టులో వివాదం నడిచిందని, అయితే సంబంధిత వ్యక్తి కోర్టుకు హాజరుకాకపోవడంతో ఆ కేసు కొట్టివేయబడిందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఈ భూమికి సంబంధించి కోర్టు నుంచి తన ఫేవర్లో ఇంజక్షన్ ఆర్డర్ అమల్లో ఉందని వివరించారు.శివరాత్రి రోజున దౌర్జన్యం2022లో ఈ స్థలాన్ని వాషింగ్ సెంటర్కు అద్దెకు ఇచ్చిన సమయంలోనూ అడ్డంకులు సృష్టించడంతో కీసర పోలీస్ స్టేషన్లో కేసు నమోదైందని పేర్కొన్నారు. ఇటీవల మహాశివరాత్రి రోజున తాను లేని సమయంలో పెద్దిరెడ్డి భారతి, పెద్దిరెడ్డి శృతి రెడ్డి, శ్వేతా రెడ్డి తదితరులు రౌడీలతో వచ్చి స్థలంలో ఫ్రీ కాస్ట్ వాల్స్ నిర్మించారని, తాను తిరిగి వాటిని తొలగించి మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.వాచ్మెన్పై బెదిరింపులుఫిబ్రవరి 28 రాత్రి 9 గంటల సమయంలో మరోసారి రౌడీలతో వచ్చిన సదరు వ్యక్తులు స్థలంలో విధుల్లో ఉన్న వాచ్మెన్ మరియు అతని కుమారుడిని బెదిరించారని ఆరోపించారు. ఈ ఘటనతో వాచ్మెన్ తీవ్ర భయానికి గురై స్పృహ తప్పి పడిపోగా, వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు వెల్లడించారు. పోలీసుల జోక్యం కోరిన బాధితుడు"మా వద్ద అన్ని ఒరిజినల్ పత్రాలు ఉన్నాయి. కోర్టు ఆర్డర్ కూడా అమల్లో ఉంది. అయినప్పటికీ రౌడీలను తీసుకువచ్చి పదేపదే బెదిరిస్తున్నారు. మా కుటుంబానికి ప్రాణహాని ఉంది. పోలీసులు వెంటనే స్పందించి మాకు రక్షణ కల్పించి, దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని వెంకట్ రామ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి.



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణ పేట జిల్లా** మక్తల్ మండలం జౌలాపురం గ్రామ బీజేపీ నాయకులు గత సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ డా బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ని మా గ్రామానికి ముఖ్య రహదారి అయిన జక్లేర్ వెళ్ళే రహదారి గుంతలమయమైందని మరమ్మతులు చేయాలని కోరగా బీజేపీ సర్పంచ్ అభ్యర్థిని గెలిపిస్తే ఖచ్చితంగా సొంత నిధులతో మరమ్మత్తు చూపిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు భూమిపూజ చేసి మరమ్మతుల పనులు ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో జౌలాపురం సర్పంచ్ బాలకిస్టప్ప ఉపసర్పంచ్ హనుమంతు మరియు గ్రామపెద్దలు బీజేపీ నాయకులు మరియు బీజేపీ మక్తల్ మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి నారాయణ పేట జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ జాక్లేర్ శేఖర్ రెడ్డి మరియు నర్వ మండల బీజేపీ నాయకులు మాజీ ఎంపీటీసీ నీరజ్ నర్వ మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ (లంకల్ ఉప సర్పంచ్) కోశాధికదికారి నాగన్న యాదవ రెడ్డి మాజీ నర్వ మండల ప్రధాన కార్యదర్శి రాం పురం నరసింహ చాకలి బోజన్న పల్లె రాంరెడ్డి వాసా సతీష్ బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సమగ్ర అభివృద్ధి కి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.**
**- సదాశివపేట మండలం చందాపూర్ గ్రామం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి.**







**సంగారెడ్డి,మార్చ్ 01,మన మహతి న్యూస్ :** మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి అన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యోద్దేశమని టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ఆదివారం సదాశివపేట మండలం చందాపూర్ గ్రామం లో ఆమె పర్యటించారు. గ్రామం లో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్, మహిళా సమాఖ్య భవనానికి, స్కూల్ కాంపౌండ్ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. అదేవిధంగా గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా గ్రామం లో ఇటీవలే నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మహిళలకుఉచిత బస్సు అవకాశం కల్పించింది అన్నారు. మహిళలకు పావులా వడ్డీ రుణాలు, మహిళా సంఘాల కు పక్కా భవనాలు, పెట్రోల్ బంక్ లను సైతం ఏర్పాటు చేసిందన్నారు. భవిష్యత్తులో మహిళా సంఘాలకు బస్సులు కేటాయించి మహిళల తో నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఇలా ప్రతీ విషయంలో మహిళల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, గ్రామ సర్పంచ్ పట్లోల్ల మల్లేష్ , ఉప సర్పంచ్ , వార్డు మెంబర్లు , మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్కర్ సమాజ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్ లకు సన్మానం.

**ముఖ్య అతిధిగా హాజరైన టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.**





**సంగారెడ్డి, మార్చ్ 01,మన మహతి న్యూస్ :** నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ లతో పాటు పలువురు కౌన్సిలర్ లను పట్కర్ సమాజ్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సమీపం లోని ఎస్-ఎస్ కే భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చైర్ పర్సన్ కూన వనితా సంతోష్, వైస్ చైర్మన్ షఫీ హఫీజ్ లతో పాటు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ లు తోపాజీ వీణా హరీష్, శ్రీకాంత్ గౌడ్, సంగీతా మహేష్ ల ను పట్కర్ సమాజ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, పట్కర్ సమాజ్ అధ్యక్షుడు కోనేరీ చందర్, మాజీ ప్రధాన కార్యదర్శి చవాన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్.




**మన మహతి న్యూస్ ప్రతినిధిని నారాయణపేట జిల్లా.** ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు జిల్లాలో నిషేధం. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్” అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. 30 పోలీస్ ఆక్ట్ మార్చ్ 31వ తేది వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు వంటి కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తులు చేసుకొని అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# నాగారం--రాంపల్లి కాలనీల మౌలిక సమస్యలపై కీలక సమావేశం





**మన మహతి న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం మార్చ్1**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాగారం రాంపల్లి ప్రాంతాల్లోని వివిధ కాలనీలు ఎన్నో సంవత్సరాలుగా మౌలిక సదుపాయాల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం వంటి సమస్యలు తరచుగా ప్రజల దైనందిన జీవితాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సమస్యలకు ఇకపై వాయిదా లేకుండా పరిష్కారం చూపాలనే లక్ష్యంతో కీలక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశాన్ని సిహెచ్ . దేవి వరప్రసాద్ రావు ఆధ్వర్యం వహించి నిర్వహించారు. కాలనీల్లో నెలకొన్న అత్యవసర సమస్యలతో పాటు, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. సమస్యలను విడివిడిగా గుర్తించి, సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణ చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారాలు సాధించాలనే నిర్ణయానికి సమావేశం చేరుకుంది.ఈ సందర్భంగా ప్రవీణ్ రాజు రాంరెడ్డి కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా వర్షాకాలంలో డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి వల్ల ప్రమాదాలు, తాగునీటి సరఫరాలో అంతరాయాలు వంటి అంశాలను వివరించారు.ఇవే కాకుండా, కాలనీల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తానని సాయినాథ్ గౌడ్ భరోసా ఇచ్చారు. సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాలనీ ప్రతినిధులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో వేణుగోపాల్ సహా వివిధ కాలనీల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు పాల్గొన్నారు. కాలనీల అభివృద్ధి కోసం సమిష్టి ప్రయత్నాలు కొనసాగించాలని, ప్రజల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే బాధ్యతను ప్రతి ఒక్కరూ పంచుకోవాలని సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది.మొత్తంగా, నాగారం--రాంపల్లి ప్రాంతాల కాలనీల సమస్యలకు ఇది ఒక మలుపు తిరిగే సమావేశంగా అభివర్ణించవచ్చు. సమస్యలపై చర్చకే పరిమితం కాకుండా, కార్యాచరణ దిశగా అడుగులు వేయాలని తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో కొత్త ఆశలు నింపుతున్నాయి.

మన మహతి న్యూస్

సోమవారం,
మార్చి 02, 2026

manamahatinews.com

# కాకతీయుల కాలం నాటి దేవాలయంలో బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎన్.సురేష్ రెడ్డి





**మన మహతి న్యూస్ మలకల పల్లి**
ములకలపల్లి మండలం అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని కాకతీయుల కాలం నాటి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు, దేవుని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలకు శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్. సురేష్ రెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాల్వంచ గుడిపాడు (రామచంద్రపురం) శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి అన్నపురెడ్డిపల్లికి చేరుకున్న ఆయనకు స్థానిక సర్పంచ్ తిరుపతమ్మ, మాజీ జడ్పీటీసీ భారత లావణ్య ఆధ్వర్యంలో పూలదండలు, బొకేలు, శాలువాతో ఘన స్వాగతం పలికారు. పూలు జల్లుతూ ఆహ్వానించారు. అనంతరం శ్రీ బాలాజీ వెంకటేశ్వర దేవాలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, ప్రధాన నిర్వహణ అధికారి పాకాల వెంకటరమణ, ప్రధాన పూజారి ప్రసాదాచార్యులు స్వాగతం పలికి ఆశీర్వచనం అందించారు. దేవాలయ చైర్మన్ భక్తులను కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా నూతన ఉత్సవ విగ్రహాల ప్రతిష్ఠాపన పూజ, ధ్వజారోహణం, హోమం కార్యక్రమాల్లో సురేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్ముల సీతారాం రెడ్డి, రమేష్ రాథోడ్, వెంకటరెడ్డి, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ కుమార్, అరేం ప్రశాంత్, శ్రీను, వెంకట్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తిరుపతమ్మ, భారత లావణ్య, జీవన్ రెడ్డి, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతను చాటుకున్న మాజీ ఎంఇఓ డా.ప్రభుదయాల్





**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
సామాజిక బాధ్యతగా ముందుకు వస్తూ కొత్తగూడెం మండల మాజీ ఎంఇఓ డా.ప్రభుదయాల్ ఆదర్శంగా నిలిచారు. ఆదివారం పాత కొత్తగూడెంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక మెనూతో భోజనం ఏర్పాటు చేసి, వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలలో విద్యావసరాలు ఉన్న విద్యార్థులను గుర్తించి, వారి అవసరాలను తీర్చేందుకు ఎప్పటికప్పుడు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ, ఇతరులు ఇబ్బంది పడకుండా తన వంతు సహకారం అందిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చదువు ప్రాముఖ్యతను వివరించి, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. చదువు విషయంలో ఏ అవసరం ఉన్నా తనకు తెలియజేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు నరేష్, శంకర్‌లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించిన చిన్నారుల నృత్య ప్రదర్శన.

**- 150 మంది చిన్నారుల చే తారా డిగ్రీ కళాశాల ప్రాంగణం లో సామూహిక కూచిపూడి నృత్య ప్రదర్శన.**








**సంగారెడ్డి, మార్చ్ 01, మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి జిల్లా కేంద్రం లోని నక్షత్ర స్ఫూర్తి డాన్స్ అకాడమీ నిర్వాహకు రాలు నిర్వాహకురాలు గీతా యజ్ఞశ్రీశిష్య బృందం నిర్వహించిన 150 మంది కళాకారుల చే కూచిపూడి వైభవం సరస్వతి స్తుతి సామూహిక కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో చిన్నారులు సామూహికంగా నృత్యం చేసి ఒక రికార్డును నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి చిన్నారులకు శిక్షణ ఇచ్చిన గీతా యజ్ఞశ్రీ ని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్సు ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, కోఆర్డినేటర్ రవి కుమార్ మెడల్‌తోపాటూ ధ్రువీకరణ పత్రం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వాసవి మా ఇల్లు వ్యవస్థాపక అధ్యక్షులు తోపాజి అనంతకిషన్, పుల్లూరి ప్రకాష్, టి వై యస్ యస్ అధ్యక్షులు కూన వేణు, పాల్గొన్నారు.

# ఆంజనేయ పురం గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన శాసనసభ్యులు





**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్ మార్చి. 2**
తిరువూరు మండలం, ఆంజనేయపురం గ్రామంలో పెద్దినేని అనసూర్య కి 62,038/- మరియు అలవాల అన్నమణి కి 22,384/- రూపాయలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు వారి ఇంటి వద్ద అందజేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావులబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో ఖర్చు పెట్టుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేయించినందుకు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు. అనంతరం గ్రామంలో పెండింగ్ రోడ్లు, డ్రైనేజీ, కాలనీలు సమస్యలు గురించి మహిళలు శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి త్వరలో కూటమి ప్రభుత్వ సహకారంతో పరిష్కరిస్తారని హామీ ఇచ్చిన శాసనసభ్యులు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మామిడి నరసింహారావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బజ్జూరి శ్రీనివాసరావు, బూత్ కన్వీనర్ షేక్ జానీ, సీనియర్ నాయకులు షేక్ మస్తాన్, వలపనబోయిన పుల్లయ్య, మామిడి సుందరరావు, గుమ్మా వీరకృష్ణ, మౌలాలి, మరియు మహిళలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



**సంగారెడ్డి, మార్చ్ 01, మన మహతి న్యూస్ :**
కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో మాజీ సర్పంచ్ అంకుశ ఇంద్రారెడ్డి తండ్రి సిరిపురం లక్ష్మారెడ్డి మృతి చెందడం పట్ల సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే, ఇంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మారెడ్డి మరణం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు. ఇంద్రారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ఇలాంటి క్లిష్ట సమయంలో పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విట్టల్, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వహీద్, సర్పంచ్ నర్సింలు, ఉప సర్పంచ్ పాండు రంగారెడ్డి, నాయకులు సంతోష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రాములు, సంగమేశ్వర్ గౌడ్, లక్ష్మీకాంత్, అజీమ్ తదితరులు ఉన్నారు.

# ఎర్రవెల్లిలో కేసీఆర్‌ను కలిసిన మామిళ్ళ రాజేందర్.



**సంగారెడ్డి, మార్చ్ 01, మన మహతి న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు ను ఆదివారం ఎర్రవెల్లి నివాసంలో టీఎన్జీఓస్ సెంట్రల్ యూనియన్ మాజీ అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన మామిళ్ళ రాజేందర్, కేసీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు. వివాహం విజయవంతంగా, శుభముగా జరగాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

# లక్ష్మీదేవిపల్లిలో వీధి దీపాల ఏర్పాటు : సర్పంచ్ తాటి అనిత



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీదేవి పల్లి మండలంలో నూతన పాలకవర్గం అభివృద్ధి పనుల్లో వడివడిగా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ తాటి అనిత పర్యవేక్షణలో ప్రకృతి వనం సమీపంలోని చాతకొండ రోడ్డుపై నూతన వీధి దీపాల ఏర్పాటు పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. పాదచారులు, వాహన దారులకు రాత్రివేళల్లో ఇబ్బందులు లేకుండా శాశ్వత విధి దీపాలను ఏర్పాటు చేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌ను అభినందిస్తున్నారు. ఈ పనులకు సహకారం అందించిన సంజయ్ నగర్ సర్పంచ్ తాటి బాలకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆత్మీయ మిత్రుడు - అందరివాడు - సామాజికవేత మెహర్ బాబాను - కలిసిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు - కన్నె పోగు ప్రసన్న కుమార్ మాదిగ



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్ మార్చి .2**
అందరివాడు, సామాజిక వేత ఆత్మీయ మిత్రుడు మెహర్ బాబాను ఆత్మీయంగా తన కార్యాలయంలో కలిసిన ఎమ్మార్పీఎస్ తిరువూరు మండల అధ్యక్షుడు కన్నె పోగు ప్రసన్నకుమార్ తిరువూరు నగర పంచాయతీలో ప్రవేట్ వర్కర్ గా విధులు నిర్వహిస్తూ ఎంఆర్పిఎస్ లో మండల తిరువూరు అధ్యక్షుడిగా గా సామాజిక కార్యక్రమాలలో సురుగ్గా పాల్గొంటున్నటువంటి కన్నె పోగు ప్రసన్నకుమార్ మాదిగఈ మధ్యకాలంలో ఉద్యోగరీత్యా హైదరాబాదులో ఉంటున్న నేపథ్యంలో తిరువూరులో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన నేపథ్యంలో ఆత్మీయ మిత్రుడు అన్న అంటే నేనున్నా అనే ఆత్మీయ మిత్రుడు అందరివాడు, సామాజికవేత, మెహర్ బాబాను వారి కార్యాలయంలో ఆత్మీయంగా కలిసిన ప్రసన్నకుమార్ మాదిగ,

# ఎస్సీ సంక్షేమ సంఘం గంపలగూడెం మండలం

## - ఇన్ చార్జిగా దొడ్డ నారాయణ నియామకం

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ గంపలగూడెం న్యూస్:మార్చి. 2**
గంపలగూడెం ఎస్సీ సంక్షేమ సంఘం మండల కార్యవర్గ సమావేశం తోటమాల కేకేఆర్ గెస్ట్ హౌస్ నందు మెరుగు రంజిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్సీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దుబ్బాక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగ హక్కులు పరిరక్షణ మరియు అమల



కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ ఐక్యంగా పోరాడాలి అందుకు గ్రామస్థాయి నుండి పటిష్టంగా నూతన కమిటీలను నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాల కోసం నిబద్ధతతో పనిచేసే సీనియర్ నాయకులు దొడ్డ నారాయణను గంపలగూడెం మండల ఇన్ చార్జి గా ఎన్నుకోవడం జరిగింది.కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు మేకల వేణుబాబు,బొబ్బిళ్ళ పాటి బాబురావు,గద్దల ఆదాం, పులివర్తి కోటేశ్వరరావు,వేల్పుల ప్రసాద్,వేల్పుల చిన్న వెంకటేశ్వరరావు, మారవత్తుల చినబాబు,బాబురావు తదితరులు పాల్గొన్నారు.


# లక్ష్మీపురంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ను అందించిన శాసనసభ్యులు కోలికపూడి






**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:మార్చి. 2**
తిరువూరు మండలం,లక్ష్మీపురం గ్రామంలో కిన్నెర రుక్మిణి కి 45,000/-, గడ్డం నాగమణి కి 91,358/- మరియు జొన్నలగడ్డ ఉదయ్ కిరణ్ కి 74,726/- రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు వారి ఇంటి వద్ద అందజేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుఅనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో ఖర్చు పెట్టుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేయించినందుకు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు.అనంతరం గ్రామంలో పెండింగ్ రోడ్లు,పలు సమస్యలు గురించి నాయకులు శాసనసభ్యులు వారి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తారని హామీ ఇచ్చిన శాసనసభ్యులు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,గ్రామ పెద్దలు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మందులూ మంత్రాలూ



వాళ్లందరిలో పెద్దాయన హైదరాబాదులో కొన్నిరోజులు, బమ్మెరలో కొన్నిరోజులు ఉండేవాడు. చివరి ఇద్దరూ హైదరాబాదులోనే ఉండేవారు. అయితే, నాకు ఏడేళ్ల వయసులో అనుకుంటా.. మిగిలిన వాళ్లలో మూడు కుటుంబాల వాళ్లు మా ఊరికి తరలి వచ్చారు. వాళ్లకు ఏవో బెదిరింపు లేఖలు వచ్చాయనీ, అందులో ఊర్లో కొందరి ప్రమేయం ఉందనీ, మొదట్లో తేలిగ్గా తీసుకున్నా.. 'కొడతాం, చంపుతాం' అన్న వార్తలు వచ్చేసరికి, అన్నదమ్ములంతా ఊరు వదిలి తలో దారిపట్టారనీ పెద్దవాళ్లు అనుకున్నారు. ఆ తరువాత కొన్నాళ్లకే ఆ లేఖలు వీళ్లకు కాదనీ, తప్పుగా వీళ్లను టార్గెట్ చేశారనీ తెలిసిందట. ఏదేమైనా వాళ్లు ఊరు వదిలిపోవడానికి ఆ లేఖలు కారణమయ్యాయట.అమ్మకు మేనమామ పిల్లలంటే సొంత అన్నదమ్ముల్లాగానే కనుక.. వాళ్లను బాగా అభిమానించేది. నాన్న ఆదరణ, సహకారం వల్ల వాళ్లలో ఒకాయన మా ఊర్లో ఇల్లు కట్టుకుంటే, మిగతా ఇద్దరూ ఇళ్లు కొనుక్కున్నారు. వాళ్ల పిల్లలతో మా అనుబంధం అలానే కొనసాగింది. సొంత ఊరిలో అంత పెద్ద గడీని, మందీ మార్బలాన్నీ వదిలి.. అమ్మ పుట్టిన పదిహేడు రోజులకే అమ్మమ్మ చనిపోవడంతో.. తాత, మేనమామ వద్ద బమ్మెరలో పెరిగింది. అమ్మ మేనమామకు ఒక కూతురు, ఏడుగురు కొడుకులు ఉన్నా.. అమ్మ పుట్టిన పదిహేడు రోజులకే అమ్మమ్మ చనిపోవడంతో.. తాత, మేనమామ వద్ద బమ్మెరలో పెరిగింది. అమ్మ మేనమామకు ఒక కూతురు, ఏడుగురు కొడుకులు ఉన్నా.. అమ్మను కూడా ఎంతో ప్రేమగా పెంచారట. అందుకని వాళ్లను తోడబుట్టిన వాళ్లలానే అమ్మ చూసేది.అమ్మను కూడా ఎంతో ప్రేమగా పెంచారట. అందుకని వాళ్లను తోడబుట్టిన వాళ్లలానే అమ్మ చూసేది.ఇక్కడ చిన్న ఇళ్లల్లో ఉన్నారని అమ్మ బాగా బాధపడేది. వీలైనంత వరకు వాళ్లకు ఏదో రకంగా సహాయపడాలనే చూస్తుండేది.అందులో వాసు చిన్నాయన భలే అందంగా ఉండేవాడు. తెల్లటి పైజమా, కలర్ లాల్చీ, కూలింగ్ గ్లాసెస్, జుట్టుకు బిల్ క్రీమ్‌తో ఎప్పుడూ తళతళలాడుతూ కనిపించేవాడు. అందరితో కలుపుగోలుగా నవ్వుతూ ఉండేవాడు. అమ్మ ఆయన్ని.. 'వాసూ, వాసయ్యా' అని పిలిచేది. ఆయనో చిన్నసైజు డాక్టరు. ఎవరైనా కాస్త మలబద్ధకంతో ఉన్నారంటే.. "ఏమున్నది! ఓ 'డెల్కోలాక్స్' ఏస్కుంటే అయిపాయే" అనేవాడు. ఎవరికైనా విరేచనాలు అవుతుంటే, ఇంట్లో పెద్దవాళ్లు మెంతులు, పెరుగు తినమంటుంటే.. "ఎహె గవన్ని గాదు! ఒక్క 'అండియాల్' ఏస్కుంటే దెబ్బకు సీల్ పడ్తది" అనేవాడు. జలుబు చేసి బాధపడుతుంటే.. "మూడ్రోజులు కోల్డరిన్ ఎయ్యండి. అదే పోతది" అని సలహా ఇచ్చేవాడు. అజీర్ణంగా ఉంటే.. అమ్మ పుట్టిన పదిహేడు రోజులకే అమ్మమ్మ చనిపోవడంతో.. తాత, మేనమామ వద్ద బమ్మెరలో పెరిగింది. అమ్మ మేనమామకు ఒక కూతురు, ఏడుగురు కొడుకులు ఉన్నా.. అమ్మను కూడా ఎంతో ప్రేమగా పెంచారట. అందుకని వాళ్లను తోడబుట్టిన వాళ్లలానే అమ్మ చూసేది.'డైజిన్', తలనొప్పి అంటే 'యాస్పిరిన్', కడుపు నొప్పి లేస్తే 'జెలూసిల్'.. ఇట్లా రానురానూ అందరికీ వైద్య సలహాలిచ్చి మందుల్ని సూచించేవాడు. మందుల పేర్లు, వాటి ఉపయోగాలే కాదు.. గ్లాక్సో, రాన్‌బాక్సీ, సిప్లా వంటి ఏ కంపెనీ ఏ ట్యాబ్లెట్‌ను తయారు చేస్తుందో కూడా చెబుతుండేవాడు. మొత్తానికి ఆయన నోట్లోంచి ఎప్పుడు చూసినా ఏవో మందుల పేర్లు వస్తూనే ఉండే.చాలా విచిత్రమైన సంగతి ఏమిటంటే.. అమ్మ పుట్టిన పదిహేడు రోజులకే అమ్మమ్మ చనిపోవడంతో.. తాత, మేనమామ వద్ద బమ్మెరలో పెరిగింది. అమ్మ మేనమామకు ఒక కూతురు, ఏడుగురు కొడుకులు ఉన్నా.. అమ్మను కూడా ఎంతో ప్రేమగా పెంచారట. అందుకని వాళ్లను తోడబుట్టిన వాళ్లలానే అమ్మ చూసేది.ఆయన మంత్ర వైద్యుడు కూడా. నాకు అబ్బురమనిపించిన విషయం అది. ఓరోజు మేము పొద్దున్నే బడికి వెళ్తూ వాళ్లింటి ముందు రాగక్క కోసం ఆగాము. అప్పుడే అక్కడికి మంచం మీద ఓ యువకుణ్ని పడుకోబెట్టి నలుగురు మోస్తూ హడావుడిగా పరిగెత్తుతున్నట్టుగా తీసుకొచ్చారు. అమ్మ పుట్టిన పదిహేడు రోజులకే అమ్మమ్మ చనిపోవడంతో.. తాత, మేనమామ వద్ద బమ్మెరలో పెరిగింది. అమ్మ మేనమామకు ఒక కూతురు, ఏడుగురు కొడుకులు ఉన్నా.. అమ్మను కూడా ఎంతో ప్రేమగా పెంచారట. అందుకని వాళ్లను తోడబుట్టిన వాళ్లలానే అమ్మ చూసేది.ఆ గుంపులో ఎవరో.. "జర్ర దొరను పిలువుండయ్యా! బిన్న పిలువుండి, పోరనికి పాము కుట్టింది" అని ఆత్రుత పడుతూ అన్నాడు.అమ్మ పుట్టిన పదిహేడు రోజులకే అమ్మమ్మ చనిపోవడంతో.. తాత, మేనమామ వద్ద బమ్మెరలో పెరిగింది. అమ్మ మేనమామకు ఒక కూతురు, ఏడుగురు కొడుకులు ఉన్నా.. అమ్మను కూడా ఎంతో ప్రేమగా పెంచారట. అందుకని వాళ్లను తోడబుట్టిన వాళ్లలానే అమ్మ చూసేది. ఒక్క నిమిషంలోనే వాసు చిన్నాయన బయటికి వచ్చాడు. ఆ సమయంలో పైన షర్ట్ కూడా వేసుకుని లేడాయన."ఎక్కడ కుట్టింది?" అడిగాడు."మడికట్ల కాడ గడ్డి కోస్తాంటె గెట్టు మీదికెల్లి జప్పున కాలు అందుకున్నదట పురుగు!" ఎవరో జవాబిచ్చాడు. చిన్నాయన వెంటనే తన ఒంటికి ఉన్న లుంగీ చివరన పర్రున చింపి.. ఆ యువకుడి కాలి పిక్కకు పాము కాటుకు కొద్దిగా పైన గట్టిగా కట్టాడు. ఇంటి ముందే ఉన్న వేపచెట్టు కొస కొమ్మలను వంచి లేత చిగుర్లను తెంపి అతన్ని నమలమన్నాడు. ఇంట్లోకి వెళ్లి మరేదో తెచ్చి నోట్లో పోసాడు. ఇదంతా చేస్తూ చిన్నాయన ఏదో చదువుతూనే ఉన్నాడు. అది చూస్తూ మేము కాసేపు అలానే ఉండిపోయాము. ఇక స్కూలుకు ఆలస్యం అవుతుందని వెళ్లిపోయాం"రాగక్కా! చిన్నాయన ఆ పాము కుట్టినాయినకు ఏం చేస్తడు?" అడిగాను. హాస్పిటల్‌కు కాకుండా ఇక్కడికెందుకు వచ్చారో అనుకుంటూ. "నానకు పాము మంత్రం వచ్చు. ఎందర్నో బతికించిండు. ఎక్కడెక్కడి నుంచో ఒస్తరు" అంది రాగక్క. "మరి ఒచ్చే లోపల్నే ఏమన్న అయితెట్ల?" నా అనుమానం. "ఎమ్మో మరి!".. రాగక్క సమాధానం. నా డౌట్ తీరక అమ్మను అడిగాను. "అవును! శానామంది వాసు దగ్గరికి ఒస్తరు. మంత్రం మహిమ ఉంటదో ఏమో! బాగయి పోతున్నరు మరి!" అమ్మ సమాధానం కూడా నాకు సంతృప్తినివ్వలేదు కానీ, ఊరుకున్నాను.చాలా ఏళ్ల తరువాత ఎక్కడో చదివాను. అమ్మ పుట్టిన పదిహేడు రోజులకే అమ్మమ్మ చనిపోవడంతో.. తాత, మేనమామ వద్ద బమ్మెరలో పెరిగింది. అమ్మ మేనమామకు ఒక కూతురు, ఏడుగురు కొడుకులు ఉన్నా.. అమ్మను కూడా ఎంతో ప్రేమగా పెంచారట. అందుకని వాళ్లను తోడబుట్టిన వాళ్లలానే అమ్మ చూసేది.పాములన్నీ విషపూరితమైనవి కావనీ, పాము కుట్టగానే చచ్చిపోరనీ, కొన్నిసార్లు పాము కుట్టిందనే భయంతోనే గుండె ఆగి చచ్చి పోతారనీ. బహుశా మంత్రం సంగతేమో గానీ, వాసు చిన్నాయన వాళ్లకు బతుకుతారనే భరోసా ఇచ్చి, ఆ తరువాత వేపాకు, మరొకటి ఇచ్చి వైద్యం చేసేవాడనుకుంటా. వాళ్ల దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకునేవాడు కాదు చిన్నాయన, పైగా ఆయన ఒంటి మీద ఆ సమయంలో ఉన్న తువ్వాళ్లు, లుంగీలు చినిగిపోయేవి కూడా. తరువాత కొన్నేళ్లకు వాళ్ల కుటుంబం నల్గొండకు షిఫ్ట్ అయ్యాక కూడా.. "పాము మంత్రం ఏసే దొరోళ్లు లేరా?" అని అడిగిపోతూ ఉండేవారు. ఊర్లో చాలామంది ఇప్పటికీ గుర్తుచేస్తారు కూడా.

# హర్ష టౌన్షిప్‌లో మేయర్ మరియు కార్పొరేటర్‌కు ఘన సన్మానం



**మన మహతి న్యూస్ పాల్వంచ** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలంలోని హర్ష టౌన్షిప్ (కలెక్టరేట్ ఎదురుగా)లో భానోత్ రాములు నాయక్ స్వగృహంలో ఆయన అధ్యక్షతన కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ చౌహన్ మరియు 31వ డివిజన్ కార్పొరేటర్ నునావత్ శ్యామల దినేష్లకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టౌన్షిప్‌లో నెలకొన్న సమస్యలను మేయర్ దృష్టికి తీసుకెళ్లి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన మేయర్ మాట్లాడుతూ హర్ష టౌన్షిప్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అధికార యంత్రాంగంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ వెంకటయ్య, మాలత్ రాజయ్య, ఎల్వీబియ్యం రత్నాకర్, భానోత్ శంకర్, భానోత్ శర్మన్, గడ్డం శీను, అశోక్, ప్రొఫెసర్ చిన్న, జ్యోతి, గోపి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఫారెస్ట్ రాములు, మోతిలాల్, కృష్ణ, రామకృష్ణ, నరేంద్ర, వేణు తదితర కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ ఐక్యత, సోదర భావాన్ని చాటి చెబుతుంది: ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**మన మహతి న్యూస్ కొత్తగూడెం** కొత్తగూడెం పట్టణంలోని మధుర బస్తీలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రంజాన్ పండుగ సోదరభావం, సహనం, దానం వంటి గొప్ప విలువలను మనకు తెలియజేస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.కె. షాబీర్ భాష, ఎర్ర లింగేష్, సినీ ప్రముఖులు.. మద్దెల శివకుమార్.. తదితర నాయకులు,స్థానిక ప్రముఖులు,యువకులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. కార్యక్రమం భక్తి, ఐక్యతా భావంతో సాగింది.

# 56వ డివిజన్‌లో మెగా మెడికల్ క్యాంపు -- ఉచిత మందుల పంపిణీ



56వ డివిజన్ పరిధిలోని శ్రీవెంకటరమణ ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో ఈ రోజు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ రాయపాటి మానస, డాక్టర్ వేణు ఆహ్వానం మేరకు 56వ డివిజన్ కాంగ్రెస్ నాయకురాలు మాజీ 24వ వార్డు కౌన్సిలర్ బాలశెట్టి సత్యభామ క్యాంపును సందర్శించారు.వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను ఆమె సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్లు కూడా తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తూ బాలశెట్టి సత్యభామను సన్మానించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి క్యాంపులు మరింతగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుందర్ రాజ్,56వ కాంగ్రెస్ నాయకురాలు 24వ మాజీ వార్డు కౌన్సిలర్ సత్యభామ, జుబ్బు,విష్ణు,మొమీద్,కోరి రాజు,రమేష్, వరలక్ష్మి, రాణి, జగదీష్ పాల్గొన్నారు.

# ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ ను అభినందించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్



**మన మహతి న్యూస్ మహబూబాబాద్** జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ తో కలిసి వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో 1368 వ మొక్క నాటిన ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ శాలువతో సత్కరించి అభినందించిన ఎస్టీ కమిషన్ సభ్యులు విశ్వామిత్ర చౌహాన్ గురించి తాను మీడియాలో చూశానని చిన్న వయసులో పర్యావరణ పరిరక్షణ కొరకు చేస్తున్న సేవలు అమోఘం అని అన్నారు ప్రతి తల్లిదండ్రులు పిల్లలకు మొక్కల పట్ల అవగాహన కలిగించాలని అన్నారు సమస్త మానవాళికి ప్రకృతి జీవనాధారం అని ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు చెట్లను రక్షిస్తే ప్రకృతిని రక్షించినట్లే అని అన్నారు

# రాజకీయాల్లో భాష మారాలి.. వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు



**ఖమ్మం జిల్లా, మార్చి 1:** దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలు జరగటం సంతోషకరమని భారత మాజీ ఉప రాష్ట్ర పతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. 'అటల్‌జీకి అక్షర నిరాజనం' కవితా సంకలనం పుస్తకం ఆవిష్కరించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తనకు పితృసామానులైన వాజ్‌పేయికి నివాళులర్పించడం తన బాధ్యత అని తెలిపారు. (ఆదివారం) ఖమ్మం జిల్లాలో వెంకయ్య నాయుడు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వాజ్‌పేయి నాయకత్వంలో అఖిల భారత జనతా పార్టీకి అధ్యక్షుడిగా పని చేసే మహాభాగ్యం తనకు దక్కిందని చెప్పుకొచ్చారు. ప్రజా హృదయ సామ్రాట్‌గా అటల్‌జీని పిలుచుకుంటారని వివరించారు.వాజ్‌పేయి జీవితాన్ని అధ్యయనం చేయాలి..వాజ్‌పేయి ఎందరో నాయకులను తయారు చేశారని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. నేటి యువత ఆయన జీవితాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. యువత వాజ్‌పేయి లాంటి నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు. వ్యక్తిగత విమర్శలు చేయడం, అభ్యంతరకరంగా మాట్లాడటం నేడు గొప్పతనంగా భావిస్తున్నారని.. అలా మాట్లాడటం గొప్ప తనం కాదనే విషయాన్ని యువత తెలుసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. తాను పదవి విరమణ చేశానే కానీ పెదవి విరమణ చేయలేదని ఒక మిత్రుడికి చెప్పానని తెలిపారు. పత్రికల్లో, టీవీల్లో తాను పెద్దగా కనిపించడం లేదని ఆ మిత్రుడు అమెరికాలో అడిగారని ప్రస్తావించారు. పత్రికల్లో, టీవీల్లో అనుచితంగా మాట్లాడే వాళ్లని చూపిస్తున్నారని.. వ్యక్తిగత విమర్శలు చేసే వాళ్లని చూపిస్తున్నారని.. ఆ విధంగా మాట్లాడటం తనకు రాదని.. అలాంటి విమర్శలు తనకు చేతకాదని ఆ మిత్రుడికి చెప్పానని గుర్తుచేశారు. వాజ్‌పేయి వంటి మహానేత జీవితాలు ఆదర్శంగా తీసుకొని నేటి యువత ఆదర్శవంతమైన రాజకీయ నాయకులుగా ఎదగాలని దిశానిర్దేశం చేశారు.యువత రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు..నేటి రాజకీయ నాయకుల ప్రవర్తన, వాళ్ల మాటలు చూసి యువత రాజకీయాల్లోకి రావాలంటేనే ఆలోచిస్తున్నారని, ఉత్సాహంగా ముందుకు రాలేకపోతున్నారని వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. విలువలతో కూడిన రాజకీయం ప్రమాణాలు సిద్ధాంతాలతో కూడిన రాజకీయం మళ్లీ రావాలని ఆకాంక్షించారు. నేడు సిద్ధాంతాలు లేవని.. అంతా రాద్ధాంతమేనని తెలిపారు. పదవుల కోసం పార్టీలు మారే రాజకీయాలు మంచిది కాదని హితవు పలికారు. పదవుల కోసం ఏ ఎండకు ఆ గొడుగు పట్టినట్లుగా నేతలు పార్టీలు మారుతున్నారని విమర్శించారు. ఇది సరైన పద్ధతి కాదని సూచించారు. ఒకప్పుడు కశ్మీర్‌కి వెళ్లాలంటే అక్కడి ప్రభుత్వం అనుమతి తీసుకుని వెళ్లాలని, శ్యాం ప్రసాద్ ముఖర్జీ అందుకు ఒప్పుకోలేదని ప్రస్తావించారు. తన దేశంలోకి వెళ్లటానికి తనకు అనుమతి ఎందుకంటూ ఆయన కశ్మీర్‌లో ప్రవేశించారని గుర్తుచేశారు. అక్కడ శ్యాంప్రసాద్ ముఖర్జీని అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. అలాంటి రాజకీయ నేతలు మనందరికీ ఆదర్శం కావాలని సూచించారు. ఈ దేశం కోసం ప్రాణాలు ఫణంగా పెట్టి పోరాడిన ఎందరో మహానీయులు యువతకు ఆదర్శం కావాలని వెంకయ్య నాయుడు దిశానిర్దేశం చేశారు.

## రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్.. నల్గొండ జిల్లా: ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**నల్గొండ, మార్చి 01:** దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని విధంగా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పథకాన్ని తీసుకొచ్చిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ స్కూళ్లు పూర్తయితే.. దేశంలోని ప్రతి రాష్ట్రం తెలంగాణ వైపు చూస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం నల్గొండలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్లు అప్పులు చేసిందని విమర్శించారు. అవి సీమాంధ్ర కాంట్రాక్టర్లకు లాభమయ్యాయని మండిపడ్డారు.
హైదరాబాద్ మహానగరానికి కూతవేటు దూరంలో ఉన్న మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని గుర్తు చేశారు. ఈ నియోజకవర్గానికి ఎంతో చేయాల్సి ఉందన్నారు.మొట్టమొదటి అడుగు ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణమేనని తెలిపారు. నల్గొండ జిల్లా అంటే రాష్ట్ర రాజకీయాల్లో టైగర్ జోన్ అని అభివర్ణించారు. నల్లగొండ జిల్లా రాష్ట్ర రాజకీయాలను శాసించే జిల్లాతోపాటు పోరాటాల ఖిల్లా అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణలో రాహుల్ గాంధీ పర్యటన.. పూర్తి షెడ్యూల్ ఇదే



**హైదరాబాద్, మార్చి 1:** తెలంగాణ కాంగ్రెస్‌లో నూతనోత్సాహం నింపేందుకు ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ (సోమవారం) రాష్ట్రానికి రానున్నారు. వికారాబాద్‌లో జరిగే డీసీసీ అధ్యక్షుల శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఉదయం 9:20 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కి చేరుకుంటారు. ఉదయం 10:20 గంటలకు శంషాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా వికారాబాద్‌కు బయలుదేరుతారు. ఉదయం 10:30 గంటలకు వికారాబాద్ చేరుకుని, అక్కడి హరిత హోటల్‌లో జరిగే శిక్షణ తరగతులకు హాజరవుతారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4:30 వరకు రోజంతా డీసీసీ అధ్యక్షులు, పార్టీ కీలక నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం 5:00 గంటలకు తిరిగి శంషాబాద్ చేరుకుని, అక్కడి నుంచి ఢిల్లీకి ప్రయాణమవుతారు.కీలక చర్చలు..రాహుల్ గాంధీ పర్యటనలో కేవలం శిక్షణ తరగతులకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన కొన్ని అంశాలపై కూడా దృష్టి సారించనున్నారు. తెలంగాణ నుంచి ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపికపై రాహుల్ గాంధీ ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సామాజిక సమీకరణాలు, పార్టీ విధేయత ప్రాతిపదికన పేర్లను ఖరారు చేసే ఛాన్స్ ఉంది.మాజీ మావోయిస్ట్ నేతలతో భేటీ..రాహుల్ గాంధీ పర్యటనలో మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. మావోయిస్ట్ మాజీ అగ్రనేతలను కలవనున్నారు. ప్రజా సమస్యలు, క్షేత్రస్థాయి పరిస్థితులపై వారితో చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. వికారాబాద్‌లో భారీ ఏర్పాట్లు..రాహుల్ గాంధీ పర్యటన దృష్ట్యా వికారాబాద్ హరిత హోటల్ పరిసరాల్లో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. పార్టీ నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. డీసీసీ అధ్యక్షులకు పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై రాహుల్ గాంధీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పిస్తారని సమాచారం. రాహుల్ గాంధీ పర్యటనతో తెలంగాణ కాంగ్రెస్ కేడర్‌లో కొత్త ఉత్సాహం రానుంది. ముఖ్యంగా రాజ్యసభ అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు రేపటితో తెరపడనుంది.

## కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీ ముఠా గుట్టరట్టు




**హైదరాబాద్, మార్చి 1:** హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కల్తీ తయారీ కేంద్రాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. శంషాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్, పహాడీషరీఫ్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో అక్రమ తయారీ కేంద్రం బట్టబయలైంది. పోలీసుల వివరాల ప్రకారం.. ప్రధాన నిందితుడు అబ్దుల్ సత్తార్ సహా నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కంపెనీలు ఖీూూ× అనుమతులు లేకుండా అక్రమంగా కల్తీ పేస్ట్ తయారీ చేస్తున్నారు. ఉత్పత్తిలో సింథటిక్ రంగులు, తక్కువ నాణ్యత గల పదార్థాలు ఉపయోగించి, అపరిశుభ్రమైన వాతావరణంలో తయారుచేసి స్థానిక దుకాణాలకు సరఫరా చేస్తున్నారు.పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటిలో సుమారు రూ.10 లక్షల విలువైన అల్లం, వెల్లుల్లి, ఇతర మిశ్రమాలు, ముడిసరుకు ఉన్నాయి. మొత్తం 340 కిలోలకు పైగా అల్లం – వెల్లుల్లి పేస్ట్, 12 భారీ టబ్బులు, 20 బ్యాగుల వెల్లుల్లి, 5 బ్యాగుల ఉప్పు, ఫుడ్ కలర్స్, సిట్రిక్ యాసిడ్ పౌడర్ కూడా స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు గ్రైండింగ్, మిక్సింగ్ మెషిన్లు, ప్యాకింగ్ సామగ్రి కూడా సీజ్ చేశారు. ఈ ఉత్పత్తులు ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరంగా ఉన్నాయని పోలీసులు వెల్లడించారు.పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో 318(4), 275, 223 తీ/ష 3(5) దీచీూ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల ద్వారా ఆహార ప్రమాణాల ఉల్లంఘనలను నియంత్రించడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించి, ఈ సరఫరా వెనుక ఉన్న ఇతర నెట్‌వర్క్ గురించి విచారణ జరుపుతున్నారు. ఆహార ఉత్పత్తుల ప్యాకెట్లపై ఖీూూ× మార్క్ లేనివి కొనవద్దని సూచించారు. అతి తక్కువ ధరకు వచ్చే విడి అల్లం – వెల్లుల్లి పేస్ట్‌లను కొనుగోలు చేయొద్దని, ఆహార భద్రత విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

## నెలలుగా రేషన్ తీసుకోవట్లేదా మీ కార్డు కట్ అవుతుంది! లెక్కలు తీస్తున్న అధికారులు



**హైదరాబాద్, మార్చి 1:** ప్రతి నెలా తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే సన్న బియ్యాన్ని కొందరు లబ్ధిదారులు తీసుకోకపోవడం పలు ు దారి తీస్తుంది. ఆయా కార్డుల వివరాలపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టారు. అసలు ఎందుకిలా జరుగుతుందనే అంశంపై ఆరా తీస్తున్నారు. ఒకవేళ అనర్హులను గుర్తిస్తే వారి రేషన్? కార్డు రద్దు చేయనున్నారు. ఒకవేళ అర్హులకే సమస్యలుంటే నేరుగా పరిష్కరిస్తారు.రేషన్ లబ్ధిదారుల్లో వరుసగా గత ఆరు నెలలుగా ఎవరెవరు బియ్యం తీసుకోవడం లేదో, ఆ వివరాలను పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి మండల తహసీల్దార్ ఆఫీస్? లాగిన్‌కు సిబ్బంది పంపించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఎంక్వైరీ చేయనున్నారు. కార్డుదారులు స్థానికంగా ఉన్నారా? లేదా ఇతర ప్రాంతానికి వలస వెళ్లారా? ఒకవేళ అనర్హులుగా ఉన్నారా అనేటువంటి వివరాలు సేకరించనున్నట్లు సమాచారం.ఎందుకు తీసుకోవడం లేదని ఆరా : ప్రభుత్వ పథకాలను అమలు చేయడానికి రేషన్ కార్డును అధికారులు ప్రామాణికంగా తీసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షల కొత్త కార్డులను మంజూరు చేసింది. పాత రేషన్? కార్డుల్లోనూ పేర్ల నమోదుకు అవకాశం కల్పించారు. దీంతో లక్షల సంఖ్యలో రేషన్? కార్డులను కొత్తగా పొందారు. అయితే వీరిలో చాలామంది సన్న బియ్యం తీసుకునేందుకు రావట్లేదు. దీనికి అసలు కారణాలేమిటో గుర్తించాలని అధికారులను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. వరుసగా ఆరు నెలలుగా రేషన్ బియ్యం తీసుకోకుంటే, ఎందుకో ఆరా తీయాలని అధికారులకు సూచించింది. అర్హులకు సమస్యలున్నా పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.విచారణ చేయకుండానే మంజూరు చేశారు : గతంలో పలు దరఖాస్తులపై ఆర్ఐలతో క్షేత్రస్థాయిలో విచారణ చేయించలేదనే విమర్శలు పెద్ద ఎత్తున ఉన్నాయి. కొన్ని మండలాల్లో ఒక్కో కార్డుకు రూ.2 వేల వరకు అధికారులు వసూలు చేశారనే ఆరోపణలు అప్పట్లో వినిపిచాయి. దీంతో పలువురు అనర్హులు రేషన్ కార్డులను పొందినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నయి. ఈ నేపథ్యంలో విచారణ చేస్తే అనర్హుల లెక్క మొత్తం తేలనుంది. పూర్తిస్థాయి మార్గదర్శకాలు రావాల్సి ఉందని పౌర సరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు.ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యం తెచ్చుకోవడం. వాటిని 10 రూపాయలకో, 20 రూపాయలకో అమ్ముకోవడం, ఆ తర్వాత దుకాణానికి వెళ్లి సన్నబియ్యం కొనుగోలు చేయడం. చాలా మంది లబ్ధిదారులు చేస్తున్న పని సాధారణంగా ఇదే జరుగుతుంది. అయితే, ఈ చర్యలవల్ల జనం చెబుతున్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యంలో అద్భుతమైన పోషకాలు ఉన్నాయని, ఈ విషయం తెలియక వాటిని ఇలా దుకాణాల్లో అమ్ముతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పోషకాలు నిండిన ఫోర్టిఫైడ్ రైస్ వదులుకొని, మార్కెట్లో దొరికే సాధారణ బియ్యం తెచ్చుకొని తింటున్నారని చెబుతున్నారు. ఇంతకీ ఈ ఫోర్టిఫైడ్ బియ్యం అంటే ఏంటి? వీటిని పండిస్తారా? తయారు చేస్తారా? ఇందులో ఏమేం పోషకాలు ఉంటాయి? సాధారణ బియ్యానికి, వీటికి తేడా ఏంటి? వంటి వివరాలు తెలుసా.మీ ఇంట్లో పోషకాహార లోపం : దేశాన్ని పట్టిపీడిస్తున్న సమస్యల్లో పోషకాహార లోపం ఒకటి. పిల్లల నుంచి పెద్దల వరకు దీనిబారిన పడుతున్నారు. వయసుకు తగిన బరువు లేకపోవడం కొందరి సమస్యకాగా తగినంత ఎత్తులేకపోవడం ఇంకా కొందరి సమస్య. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దేశంలోని ఐదేళ్లలోపు పిల్లల్లో 32 శాతం మంది వయసుకు తగ్గ బరువు ఉండటం లేదు. 35 శాతం మంది వయసుకు తగిన ఎత్తులేరు.

## శంషాబాద్ ఎయిర్ పోర్టులో పలు విమానాల రద్దు గల్ఫ్ ప్రయాణికుల అవస్థలు



**హైదరాబాద్, మార్చి 1:** ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల కారణంగా విమానయాన సంస్థలు తమ సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాయి. భద్రతా కారణాల దృష్ట్యా విమాన మార్గాలను మార్చడం లేదా రద్దు చేస్తున్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ప్రధానంగా గల్ఫ్, అరబ్ దేశాలకు వెళ్లే సర్వీసులపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. శంషాబాద్ నుంచి వివిధ దేశాలకు వెళ్లాల్సిన 23 విమాన సర్వీసులు రద్దయ్యాయి. అదేవిధంగా వివిధ దేశాల నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 21 విమాన సర్వీసులు కూడా నిలిచిపోయాయి. దుబాయ్, దోహా (ఖతార్), కువైట్, దమ్మమ్, సౌదీ అరేబియా, షార్జా, అబుదాబి, జెడ్డా, మస్కట్ దేశాలకు వెళ్లాల్సిన 23 విమాన సర్వీసులు రద్దయ్యాయి.ప్రయాణికుల ఆందోళన..ముందస్తు సమాచారం లేకుండా విమానాలు రద్దు కావడంతో ఎయిర్ పోర్టులో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇతర దేశాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు తమ కనెక్టింగ్ ఫ్లైట్స్ మిస్ అవుతున్నామని ఆందోళన చెందుతున్నారు. కొన్ని సంస్థలు టికెట్ రీఫండ్ లేదా ప్రత్యామ్నాయ తేదీలను కేటాయిస్తున్నప్పటికీ, యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో సర్వీసులు ఎప్పుడు పునరుద్ధరిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.యుద్ధం కారణంగా విమాన మార్గాల్లో మార్పులుఇరాన్, ఇజ్రాయెల్ వైమానిక క్షేత్రాలను మూసివేయడం లేదా ప్రమాదకరంగా ప్రకటించడం వల్ల విమానాలు సుదీర్ఘ మార్గాల్లో ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల విమాన ప్రయాణ కాలం 2 నుంచి 3 గంటలు పెరుగుతోంది. సుదీర్ఘ మార్గాల వల్ల ఇంధన ఖర్చు పెరిగి, విమాన టికెట్ల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని సమాచారం. ప్రస్తుతానికి ఇరాన్, ఇజ్రాయెల్ దేశాల పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉంది. గల్ఫ్ దేశాలకు ప్రయాణించాలనుకునే వారు తమ విమాన సంస్థల నుంచి అధికారిక సమాచారం అందిన తర్వాతే ఎయిర్ పోర్టుకు బయలుదేరడం శ్రేయస్కరమని పలువురు చెబుతున్నారు.

## పదో తరగతిలో మంచి మార్కులొస్తే ఐప్యాడ్ గిఫ్ట్ ఇస్తా.



**సిద్దిపేట జిల్లా :** మంచి మార్కులు సాధిస్తే ఐప్యాడ్ గిఫ్ట్‌గా ఇస్తానని పదో తరగతి విద్యార్థులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు విజయీభవ ప్రేరణ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ స్థితిని, గతిని మార్చేదే పదో తరగతి అని విద్యార్థులతో అన్నారు. పదో తరగతి మంచి మార్కులతో పాసైతేనే మీ రాత మారుతుందని స్పష్టం చేశారు.మీ మైండ్‌లో మ్యాటర్ ఉంటే చాలదని.. మీ హ్యాండ్‌లో పవర్ ఉండాలని పదో తరగతి విద్యార్థులకు హరీశ్‌రావు తెలిపారు. చేతి రాత బాగుండాలని.. అప్పుడే మీ తల రాత బాగుంటుందని పేర్కొన్నారు. మీ చేతుల్లోనే మీ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. రాష్ట్రమంతా వస్తున్న బాసర ట్రిపుల్ ఐటీ సీట్లు ఒక ఎత్తు.. మన సిద్దిపేట స్టూడెంట్స్ కు వస్తున్న సీట్లు ఒకెత్తు అని వ్యాఖ్యానించారు. సిద్దిపేట అన్నింట్లో ఆదర్శంగా ఉంది.. పది ఫలితాల్లో ఫస్ట్ రావాలన్నదే నా తపన అని చెప్పారు. ఈ ఏడాది పది ఫలితాలలో సిద్దిపేటకు మొదటి స్థానం తెచ్చి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు.ఏకాగ్రతతో చదివితే లక్ష్యాన్ని సాధిస్తామని హరీశ్‌రావు తెలిపారు. నియోజక వర్గం నుంచి 2,875 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయబోతున్నారని పేర్కొన్నారు. నేను నా సొంత ఖర్చులతో ప్రత్యేక తరగతులకు స్నాక్స్ ఏర్పాటు చేయించానని చెప్పారు. ఇంట్లో ఉండి చదువుకోవడానికి డిజిటల్ కంటెంట్ బుక్స్ ఇచ్చానని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరుతారని చెప్పారు. బాగా చదివి ఆల్ ఇండియా సర్వీస్ లో స్థానం సాధించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని సూచించారు. సిద్దిపేట నియో జక వర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి టాప్ ర్యాంక్ సాధి ంచిన 30 మంది విద్యార్థులకు ఐ ప్యాడ్ గిఫ్ట్ గా ఇస్తానని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రష్మిక మందన్న.. రిసెప్షన్‌కి ఆహ్వానం



నాగర్ కర్నూల్ జిల్లా: టాలీవుడ్ స్టార్ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నల వివాహం రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో కుటుంబ సభ్యులు, కొద్దిమంది బంధుమిత్రుల సమక్షంలో జరిగింది. ఈ జంట తమ సొంత గ్రామంలో రిసెప్షన్ వేడుకలు గ్రాండ్‌గా జరుపుకోవడానికి సిద్ధమయ్యారు. రిసెప్షన్ వేడుకల నేపథ్యంలో నటి రష్మిక మందన్న, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో కలిశారు.సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో ముచ్చటించారు రష్మిక. ఈ నెల 4వ తేదీన తుమ్మన్‌పేట ఫామ్‌హౌస్‌లో రిసెప్షన్, సత్యనారాయణ స్వామి వ్రత వేడుకలకు రావాలని ముఖ్యమంత్రి దంపతులను ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సతీమణి రష్మిక మందన్నకు తెలంగాణ సంప్రదాయం ప్రకారం బొట్టు పెట్టి, కానుక ఇచ్చారు. ముఖ్యమంత్రి దంపతులు రష్మికను దీవించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి 'సినీ నటుడు విజయ్ దేవరకొండతో ఇటీవల వివాహబంధంలోకి అడుగుపెట్టిన సినీ నటి రష్మిక తమ వివాహ రిసెప్షన్‌కు ఆహ్వానించారు' అంటూ 'ఎక్స్' వేదికగా రాసుకొచ్చారు. ముఖ్యమంత్రి దంపతులను సగౌరవంగా ఆహ్వానించిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి కాగా, 4న తుమ్మన్ పేట ఫామ్ హౌస్ కు చేరుకోనున్న విజయ్ దేవరకొండ– రష్మిక జంట. రిసెప్షన్ వేడుకలకు సెలబ్రిటీలు, రాజకీయ నేతకు ప్రత్యేక ఆహ్వానం అందినట్లు సమాచారం.

## దండోరా అనే వేగుచుక్క మాదిగ వాడల్లో అగ్గి పుట్టించింది

**బచ్చన్నపేట, మార్చి 01 :** బచ్చన్నపేట మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవరణంలో ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఉపకులాల నాయకుల ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానంలో ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగిన అనేక ఉద్యమ ఘట్టాలలో వీరోచితమైన పాత్రను పోషించిదన్నారు. జాతి లక్ష్యాన్ని సాధించడం కోసం తృణప్రాయంగా తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించి నేలరాలిన మాదిగ అమరవీరులకు సామాజిక ఉద్యమ జోహార్లు, కన్నీటి నివాళులు అర్పించారు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com